


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 18 | మార్చి | 2026 | పేజీలు : 19

# కడుపు కోత....

ప్రసవానికి వెళ్తే ఆపరేషన్...

ధనార్జనే ధ్యేయంగా కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల తీరు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 17, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గుతోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కాసుల కక్కుర్తిలో కొన్ని ప్రైవేట్ ఆసుప్రతుల నిర్వాహకులు సాధారణ ప్రసవాలకు అవకాశం ఉన్నా ఆపరేషన్లు చేస్తు న్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా కనిపిస్తు న్నాయి. తప్పని సరిగా సాధారణ ప్రసవాలే నిర్వహించాలని ఆదేశించినా పెద్దగా ప్రయోజ నం కనిపించడం లేదు. ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ ఆసుప్రతిల్లో మూడు వంతులుగా సిజేరియన్లు మిగతా 2లో..

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్



8 లో



## వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

5 లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



4 లో

## శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి

పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




6 లో

## అధికారులు పారదర్శకంగా పని చేయాలి

విధులు, బాధ్యత లను విస్మరించవద్దు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





జి డబ్ల్యూ ఎం సి శానిటేషన్ పనుల కోసం 250 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది నియామకం కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు, మేయర్ సుధారాణి

వరంగల్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ జిల్లా 17 మార్చి 2026 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్ , ఇతర పనుల నిర్వహణకు 250 మంది సిబ్బందిని ఔట్సోర్సింగ్ విధానంలో నియమించేందుకు మంజూరు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి లు కలిసి కోరారు. సంబంధిత ఫైల్ ప్రస్తుతం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల వద్ద ఉన్నందున దానిని ఆమోదించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఈ నెలాఖరు నాటికి మంజూరు కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలు, సీసీ రోడ్లు, అంతర్గత అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి మార్చి 17మేజర్ న్యూస్): నూతన గ్రామపంచాయతీ అంగన్వాడీ భవనాల,సిసి రోడ్లు, అంతర్గత అభివృద్ధి పనులలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో నూతనంగా నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, అంతర్గత అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ భవనాలు లేని,నూతనంగా గ్రామపంచాయతీ కార్యాల యాల భవనాలు మంజూరు అయినవి 21లలో 13 పనులు పురోగతిలో ఉన్నవి, 8భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలనీ, అంగన్వాడీ కేంద్రాలు,30 మంజూరు కాగా, 23భవనాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నవి, మిగతా భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిసి రోడ్ల, మరుగుదొడ్లు, ను వెంటనే లక్ష్యంలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను నిర్మించాలని సూచించిన నేపథ్యంలో అందుకు సంబంధించి ఇదివరకే ప్రారంభమైన భవనాలను ఆర్థిక సంవత్సరం మార్చి లోగా లక్ష్యాలను పూర్తి చేయాలని, పురోగతిలో ఉన్న భవనాల నిర్మాణం కోసం సంబంధిత విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసే లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.ప్రతి అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం నిర్మించడం కోసం గతంలో ప్రారంభమైన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.గ్రామ, పట్టణ స్థాయిలలో అంతర్గత అభివృద్ధి పనులు సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, భవనాల మరమ్మత్తులు, తదితర దశలలో నడుస్తున్న పనులలో వేగం పెంచి పూర్తిచేసి ప్రజలకు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ విద్యాసాగర్, అన్ని మండలాల ఎంపీడీవోలు, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఎంపీ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపు కోత....



మొదటి పేజీ తరువాయి..

జరుగుతున్నాయని ఆ ప్రభావం తల్లి ఆరోగ్యం పై పడుతుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ ఆసుప్రతుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు నామ మాత్రంగానే ఉన్నాయనే నిపుణులు పేర్కొంటున్నారు.

## ప్రసవానికి వెళ్తే ఆపరేషనే....


కొన్ని ప్రైవేట్ ఆసుప్రతుల్లో ప్రసవాల్లో అత్యధికం ఆపరేషన్లు ఉండడం ఆరోపణలనకు తావిస్తుంది. గర్భంలో పిండం అండం తిరిగిందని, శిశువు ఉమ్మి నీరు మింగిందని కారణాలు చెబుతూ సిజేరియన్లు చేస్తున్నారు. అలాగే గర్భిణులకు ప్రసవ సమయాన బీపీలో హెచ్చ తగ్గుదల కారణంగా ఎదురయ్యే సమస్యలతోనూ ఆపరేషన్ కే మొగ్గ చూపుతు న్నారు. సాధారణ కాన్పుతో పెద్దగా ప్రయోజనం ఉండదనే దురద్దేశంతో సిజేరియన్ల వైపే మొగ్గు చూపి డబ్బులు దండుకుంటున్నట్లు సమాచారం. సిజిరేయన్ కు సాధారణ ఆసుప్రతుల్లో 50 వేలకు పైగా వసూలు చేస్తుండగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో భారీ స్థాయిలో వసూలు చేస్తున్నట్లు తెలిసింది. దీనికి తోడు కొందరు తల్లిదండ్రులు బిడ్డకు జన్మనిచ్చేందుకు మంచిముహూర్తం చూడడాన్ని ఆసరాగా చేసుకుని సిజేరియన్లు చేస్తున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్ చేయాలనే నిబంధన ఉన్నా ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కుతుండడంతో అటు తల్లి, ఇటు బిడ్డ ఆరోగ్యం పైనా ప్రభుత్వం పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# నగరం లో వరదముంపు నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయండి

### హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్

### ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ రెవిన్యూ సర్వే విభాగాలతో సమావేశం

### దృశ్య మాధ్యమం ద్వారా నగరం లోని నాలా ల స్థితి గతుల పరిశీలన



వరంగల్ టౌన్, మార్చి 17 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లో వరదముంపు నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాలతో పాటు ఇరిగేషన్ రెవిన్యూ సర్వే విభాగాలతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్, కమిషనర్ పాల్గొని సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా దృశ్య మాధ్యమం ద్వారా గూగుల్, డ్రోన్ సర్వే ద్వారా సేకరించిన నగర మ్యాపింగ్ సంబంధిత సమాచారాన్ని స్క్రీన్ పై ప్రదర్శిస్తూ నగరం లో ప్రధాన నాలాలు ప్రారంభమయ్యి ముగిసే వరకు గల ప్రాంతాలను ఆయా ప్రాంతాల్లో వాటి వెడల్పులు ఇందుకు అవరోధం గా ఉన్న నిర్మాణాలు బ్రిడ్జి లు కల్వర్టు లను కలెక్టర్ కు వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా యు జీ డి నిర్మాణ నేపధ్యం లో స్ట్రాం వాటర్ డ్రైన్ ల ఏర్పాటుకు ఇరిగేషన్, సర్వే విభాగాలు సంయుక్తం గా సమగ్ర సర్వే చేపట్టాలని ఇందుకోసం సంబంధిత కన్సల్టెన్సీ వారితో సమావేశం నిర్వహించి డేటా సేకరించడం జరుగుతుందని తెలిపారు. నగర పరిధి లో గల 130–140 వాటర్ బాడీస్ వాటికి అనుసంధానమై ఉన్న నాలాల సమాచారాన్ని ఇరిగేషన్ విభాగం వారు అందజేయాలని నగరం లోని ప్రధాన నాలాలు వాటికి కనెక్ట్ అయి ఉండే నాలా ల పై సర్వే నిర్వహించి సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రాజెక్ట్ ప్రిపరేషన్ దశలో ఉన్నందున ఎన్ ఐ టి వారి సహకారాన్ని తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బల్దియా పరిధి లోని 66 డివిజన్ ల పరిధి లో పక్కా గా నాలా మార్కింగ్ చేయాలని నాలా లు గతం లో ఏవిధం గా ఉండేవని ప్రస్తుతం వాటి స్థితి గతులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఒక్కో నాలా ఎంత వెడల్పు ఉండాలి వంటి అంశాల పై సమగ్రం గా అధ్యయనం చేయాలని, నాలా విస్తరణ లో ఏమైనా నిర్మాణాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి అంచనాలు తయారు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఏ డి సర్వే శ్రీనివాసులు ,ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ సుచరణ్ బల్దియా డి ఈ లు మొజామిల్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో ముఖ్య పాత్ర వహించాలి



## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో ముఖ్య పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మార్క్ ఫెడ్ ప్రతినిధులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా₹ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న సాగు, కొనుగోళ్లు విస్తృతమైనందున వాటికి సంబంధించిన కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలులో అనుభవం ఉన్నందున వారికి ప్రాధాన్యతనిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దీని కోసం అవసరమైన ఏర్పాట్లు చేసి ఆసక్తి గల సంఘాలను గుర్తించి వెంటనే నివేదిక తయారు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు మాత్రమే కాకుండా ఇతర స్వయం సహాయక సంఘాలకు కూడా ప్రాధాన్యత కల్పించి, ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జిల్లాకు కేటాయించిన డ్రోన్లను మహిళా సంఘాల ద్వారా ఇస్తే రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇందుకు గాను ఆసక్తి గల మహిళా సంఘాల నుంచి దరఖాస్తులు తీసుకొని, వారి ద్వారా డ్రోన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఎరువుల కొరత లేకుండా గ్రామస్థాయిలో రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సులభంగా, కాలానుగుణంగా అందించడానికి మహిళా సంఘాలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. దీనికి గాను జిల్లాలోని అన్ని క్లస్టర్లలో మహిళా సంఘాలచే ఎరువుల దుకాణాలను ప్రారంభించేందుకు తక్షణమే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, ఏడిఏలు, అడిషనల్ పీడీలు, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే వందేమాతరం గీతం ను వ్యతిరేకించిన ఎంఐఎం ఎమ్మెల్యే ల సభ్యత్వం రద్దు చేయాలి

## డాక్టర్ జాడి రామరాజు నేత



ఏటూరునాగారం. మార్చి. 17. మేజర్ న్యూస్, సూర్య: మార్చి 17 మంగళవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ ఎన్నికల కమిటీ కన్వీనర్ గాడిచార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ మండలముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మేధావులు పత్రిక మిత్రులు మేధావులు ఆలోచించండి కాంగ్రెస్ బి.ఆర్. ఎస్ .,ఎం ఐ ఎం,సిపిఎం, సిపిఐ పార్టీ లు దేశ వ్యతిరేక పార్టీ లు మాత్రమే అన్నారు. అదేవిదంగా అధికార కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే ఎం ఐ ఎం ఎమ్మెల్యే లు వందేమాతరం గీతాన్ని పాడుతూ ఉండగానే అసెంబ్లీ సమావేశం నుండి వెళ్ళిపోయిన ఎం ఐ ఎం ఎమ్మెల్యే ల సభ్యత్వాలు రద్దు చెయ్యాలని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా హిందు బంధువులు ఒక్కసారి ఆలోచించండి మన సాంస్కృతిని వ్యతిరేకిస్తున్నా ఎం ఐ ఎం పార్టీ ఎమ్మెల్యేలకు మద్దతుగా ఉంటూన్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ సిపిఎం సిపిఐ పార్టీ లు మన దేశం లో ఉండడం అవసరమా కదా అనేది ఇతర పార్టీ లలో ఉన్నా హిందుబంధువులు తెలుసుకోవాలని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు హిందూ సోదరులు అక్కలు చెల్లలు అన్నలు తమ్ములు ఆలోచించండి అర్ధం చేసుకోండి హిందువులను కనుమరుగయ్యే విదంగా చట్టాలు తీస్తూ మత మార్పిడిలను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ లు పార్టీ లకు హిందువులు గా అలోచించి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ లను భూస్థాపితం చేసి మన సంస్కృతి మనం కాపాడు కోవాలని అన్నారు. అదేవిదంగా గతం లో కూడా కొంత మంది హిందూ వ్యతిరేక శక్తుల వలన దేశం విదేశీ పాలన లోకి వెళ్ళింది కాబట్టి ఇప్పుడు అటువంటి పరిస్థిలు రాకుండ ఉండాలంటే కాంగ్రెస్, బి. ఆర్.ఎస్., సిపిఎం, సిపిఐ ఎం ఐ ఎం పార్టీ లను భూస్థాపితం చెయ్యాలని అన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే ఎం. ఐ. ఎం. ఎమ్మెల్యేల సభ్యత్వంలు రద్దు చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు ఈ సమావేశం లో మాజీ ఎంపీటీసీ యర్రల ఎల్లయ్య బీజేపీ ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు , జనగాం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి



కాళేశ్వరం మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య : జాతీయ సైన్స్ దినోత్స వం- 2026 సంద ర్భంగా బాలల వైజ్ఞాని క కథా వేదిక నిర్వహిం చిన సైన్స్ ఫిక్షన్ కథల పోటీలలో పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ కాళేశ్వరం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాడుగుల వరేణ్య సుమహిత ప్రో త్సాహక బహుమతిని సాధించింది. విజేతలకు సర్టిఫికెట్తో పాటు విజే తల కథలను పుస్తకంగా ముద్రించి అందజేస్తామని పోటీల కన్వీనర్ గరిపెల్లి అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు బాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో సృజనాత్మక రచనలు చేయడం ఎంతో సంతోషకరమని, ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో విజ్ఞాన పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థిని వరేణ్య సుమహితతో పాటు గైడ్ టీచర్గా మార్గదర్శకత్వం వహించిన తెలుగు పండిట్ ఆలె జ్యోతిని ఆమె అభినందించారు.ఈ విజయం పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చిందని ప్రధానోపాధ్యాయు రాలు పేర్కొన్నారు.

## కూసం రాజమౌళికి బీజేపీ నాయకుల నివాళి



గీసుగొండ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని గంగదేవి పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది,జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఆదర్శ గ్రామ ప్రదాత, మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణం తీరని లోటని బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమౌళి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం రాజమౌళి చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.ఈ కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గటికొప్పుల రాంబాబు,బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు,రాధారపు శివకుమార్,నాయకులు కోట ఏలియా, రవి వర్మ,మడిశెట్టి రాము,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో ఉగాదికవి సమ్మేళనం

ములుగు మార్చి 17,(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లాలో ఉగాదికవి సమ్మేళనం జాతీయ సాహిత్య పరిషత్ రామప్ప సాహితీ సమితి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉగాది కవి సమ్మేళనంను 19.03.2026 గురువారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు ఎస్ బి ఎచ్ రోడ్డు లోని రామాలయంలో నిర్వహించబడును. కావున కవులు కళాకారులు, సాహిత్య అభిమానులుఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాం ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కవులను సన్మానించడం జరుగుదని జాతీయ సాహిత్య పరిషత్ రామప్ప సాహితీ సమితి తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 17 (మేజర్ న్యూస్): వైద్య శిబిరంలో వైద్య సేవలకోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు, శిశువులు, కిశోర బాలికలు , వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని, వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రకాల మొక్కలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మన ఊరు మన నర్సరీ వద్ద మొక్కలను పరిశీలించి రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తూరులో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, కాసింది పేట గ్రామంలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో వైద్య సేవల కై వచ్చిన గర్భిణీ స్త్రీలు, శిశువులు, కిశోర బాలికలు, వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, దానితోపాటు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలను పోషక ఆహారాల ప్రాముఖ్యతల పై అవగాహన కల్పించాలని స్పెషలిస్ట్ డాక్టర్లను సూచించారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గదులను, పరిసరాలను, హాజరు పట్టిక రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందుబాటులో లేని అత్యవసర మందులను సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్య సేవల కొరకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోకి వస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో ఇప్పటివరకు 28 మంది

**ప్రత్యేక వైద్య నిపుణులచే గ్రామాలలో వైద్య శిబిరాలు**

**వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేసుకోవాలి**

**గ్రామాలను పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా నర్సరీల పెంపకం**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



గర్భిణీ స్త్రీలు 20 మంది శిశువులు, 25 మంది కిషోర్ బాలికలు 54 వృద్ధులకు వైద్య సేవలు అందించమని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు తెలిపారు. జంగాలపల్లి గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన మన ఊరు నర్సరీలోని వివిధ రకాల మొక్కల ఎదుగుదలను జిల్లా కలెక్టర్ పరిశీలించి రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండాలని, ఎండలు పెరుగుతున్న దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీరు అందించాలని, నెట్ హౌస్ నిర్వహణ సక్రమంగా ఉండాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పూలు మరియు నీడను ఇచ్చే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం కొత్తూరు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల చివరి దశ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫ్లోరింగ్, ప్లాస్టింగ్, విద్యుత్ కలెక్షన్, డోర్స్ ఫిట్టింగ్ తదితర చిన్న పనులను వేగంగా పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సిద్ధం కావాలని లబ్ధిదారులకు సూచించారు. అనుకున్న సమయానికి ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని, పూర్తి అయిన ఇండ్లకు వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి



సారించాలని ఆయన సూచించారు. అనంతరం లబ్ధిదారులు కలెక్టర్ తో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎం.పి.ఓ రహీం, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అనేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజమణి సూపర్వైజర్స్ దేవమ్మ నిర్మల మేరీ, ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్సులు ఆరోగ్య కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన సాగాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

దామెర, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలోని దామెర క్రాస్ రోడ్డులో ఉన్న ఆశ్రమ బాలుర హై స్కూల్ (ఆరేపల్లి)ను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలు, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్లను పరిశీలించి, నిర్వహణపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠ్యాంశం బోధన జరుగుతుండగా, కలెక్టర్ తరగతిలో పాల్గొని బోధనను పరిశీలించారు. ఆంగ్లంలో బోధించిన పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమైందా అని ప్రశ్నించి, వారి అవగాహనను పరీక్షించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల సన్నద్ధతపై తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సమగ్రంగా సిద్ధమై, 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలిపారు.





పాఠశాలలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ, పరకాల ఆర్డీవో డా. నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎంఈఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీ బాలికల హాస్టల్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను జనగామ అడిషనల్ కలెక్టర్ పి. బెన్ షాలోం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. హాస్టల్లో వార్డెన్ ని వారి రికార్డును పిల్లలకు పెట్టే మెనూ స్టాక్ ను కిచెన్ ను తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి పేద విద్యార్థులకు అందాల్సిన ప్రతి ఒక్కటి అందాల్సిందే అని వంట చేసే వారికి అదనపు కలెక్టర్ చూపించడం జరిగింది. పేద విద్యార్థుల అందాల్సిన విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన వారిపై చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, శామీర్ పేట గ్రామ సర్పంచ్ గనిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి మార్చి 17మేజర్ న్యూస్): వైద్య కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైనా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు. హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు, హాస్పిటల్ లోని సిబ్బంది హాజరు పట్టిక, స్టోర్ స్టాక్ రిజిస్టర్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, డ్యూటీ ఆర్డర్స్, రిజిస్టర్, వైద్య పరీక్షలు నిర్వహించే ఇండెంట్ రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ లను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హాస్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. వివిధ ఆరోగ్య సమస్యల వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి నిరుపేద సామాన్య ప్రజలు తదితరులు వైద్యం కోసం రావడం జరుగుతుందని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు,ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో నాణ్యమైన, వేగమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రత్యేకంగా చిన్న పిల్లలు, డయాల





సిస్ పేషంట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పేషంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేయాలని, హాస్పిటల్ ప్రాంతంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.హాస్పటల్ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని,వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.హాస్పిటల్ లో పేషెంట్లకు వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు ఉన్నారు.





## మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి

**సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గడం తో పాటు భూసారాన్ని సంరక్షించుకోవచ్చు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



నర్సంపేట, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై రైతులనుద్దేశించి మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన, శిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు భూమి సారాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. ఎక్కువగా పురుగు మందులు, ఎరువులు వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, వాటి నివారణకు పురుగు మందులు లేని నాణ్యమైన ఆహారం అవసరమని తెలిపారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పెంచవచ్చని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు సహజ వ్యవసాయం కోసం అవసరమైన నేచురల్ ఫార్మింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి కృష్ణ, నర్సంపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 17 (మేజర్ న్యూస్): కలెక్టరేట్ ఆవరణలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) గోదామును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్





రూమ్ లో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గోదాంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్టింగిషర్లను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి



అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం సీల్ తీయడం జరిగిందని తనిఖీ చేసిన అనంతరం తిరిగి సీల్ వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో రాయితీలను అందజేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**దామెర మండలం పులుకుర్తిలో డ్రిప్పు విధానంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మిర్చి పంటలను పరిశీలించిన కలెక్టర్**



దామెర/నడికుడా, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు సకాలంలో రాయితీలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు విధానంలో హనుమ కొండ జిల్లా దామెర మండలం పులకుర్తి లో ఆయిల్ పంప్ పంట, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రైతులకు ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన డ్రిప్పు పరికరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పంటలకు సంబంధించిన వివరాలను రైతులు, ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు



ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్, మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటల రైతులు రాయితీని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు వచ్చే విధంగా పంట ఉత్పత్తి సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.





## అధికారులు పారదర్శకంగా పని చేయాలి

**విధులు, బాధ్యత లను విస్మరించవద్దు**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: రెవిన్యూ కి సంబందించిన ఏ అంశాలు పెండింగ్ లో పెట్టకూడదని నిర్దేశిత కాలం లో పూర్తి చేయాలనీ, క్షేత్ర స్థాయి లో ఎప్పటికప్పుడు పనులు పూర్తి అయితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తహసీల్దార్ లను ఆదేశించారు మంగళవారం భూ భారతి, ఇసుక తరలింపు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సెన్సస్ తదితర అంశాల మీద కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డీవోలు, తహసీల్దార్ లతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి కి సంబందించిన దరఖాస్తు లను వేగవంతం గా పరిష్కరించా లన్నారు తహసీల్దార్ ల వారీగా లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఇసుక తరలింపు గురించి మాట్లాడుతూ అక్రమ ఇసుక, మొరం, గ్రావెల్ అక్రమ రవాణా కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను, అలాగే జనాభా లెక్క ల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. మొత్తం అన్నీ అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. తహసీల్దార్ లు తమ అధికారాలను, బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి

**పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వృక్ష శాస్త్ర పరిశోధనలు వ్యవసాయ అభివృద్ధికి కీలకం**

**కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 99 రోజుల ప్రజా పాలన-పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా (పీఎం ఉష) సహకారంతో రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ - ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ క్రాప్ ఇంప్రూవ్మెంట్ అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు.సదస్సును జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఐఏఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.







కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. ఉపకులపతి ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వృక్షశాస్త్ర పరిశోధనలు వ్యవసాయ అభివృద్ధికి కీలకమని తెలిపారు.సదస్సులో ప్రముఖులు ప్రొ. వర ప్రసాద్, ప్రొ. ఎన్. రామస్వామి, ప్రొ. ఎం.డి. ముస్తఫా, ప్రొ. బత్తిని చంద్రమౌళి, ప్రొ. జి. పోషయ్య తదితరులు పాల్గొని పంటల అభివృద్ధి, బయోటెక్నాలజీ, పరిశోధన అవసరాలపై ప్రసంగించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ మాట్లాడుతూ పరిశోధనలకు కళాశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.సదస్సు కన్వీనర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంఠాత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



నడికుడా, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించి ఇంటి పన్నుల వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇంటి పన్నులు, పారిశుద్ధ్య నిర్వహణ, పాఠశాలకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ రాణి, ఎంపీడీవో రామకృష్ణ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

నడికూడ, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని నడికూడ మండలంలోని కంఠత్మకూర్ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు , వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య వారధిగా నిలిచి నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులకు చేరవేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో జరుగుతున్న ఆధునిక మా ర్పులకు రైతులను సన్నద్ధం చేయాలని, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. రైతులకు ఆధునిక పద్ధతులను అర్థమయ్యే విధంగా వివరించడంతో పాటు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు.ప్రస్తుతం వరి, మొక్కజొన్న, మిరప పంటల కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో, మార్కెటింగ్ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు నేల ఆరోగ్యాన్ని కాపాడడం ముఖ్యమని పేర్కొన్నారు. ఎరువుల వినియోగంలో మితి పాటించాలని, సేంద్రీయ వ్యవసాయం,







పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. కూలీల కొరతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ యాంత్రికరణను అవలంబించాలని తెలిపారు. అలాగే వరి పంటలో అగ్గి తెగులు, గింజ మచ్చ తెగులు నివారణ, మొక్కజొన్నలో ఎండు తెగులు తట్టుకునే రకాల ఎంపిక, మిరప పంటలో కోత అనంతర నిర్వహణపై వివరించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు.జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ మాట్లాడుతూ, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి అనసూయ ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలు, ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలను వివరించారు.వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి. రవీంద్ర నాయక్ విద్యార్థులు నిర్వహించిన సదస్సును, ప్రదర్శించిన నమూనాలను అభినందించారు. గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ కుమారస్వామి కార్యక్రమ నిర్వహణకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు తమ అనుభవాలను పంచుకోగా, రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ శాస్త్రవేత్తలు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతర సేవలందించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్:ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సరఫరా పారదర్శకంగా, నిరంతరంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం భూపాలపల్లిలోని హెచ్పీ గ్యాస్ సింగరేణి కాలరీస్కు చెందిన గ్యాస్ ఏజెన్సీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, గ్యాస్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, వినియోగదారులకు సమయానికి గ్యాస్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, గ్యాస్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.





ఎల్పీజీ డీలర్లు వినియోగదారుల బుకింగ్ క్రమాన్ని తప్పనిసరిగా పాటిస్తూ గ్యాస్ రీఫిల్లున్ని సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమాన్ని అతిక్రమించకూడదని ఆయన హెచ్చరించారు.జిల్లాలో గ్యాస్ కొరత ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మి కొందరు వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని సూచించారు.ఈ తనిఖీలో భాగంగా రోజువారీ బుకింగ్స్, డెలివరీలు, రీఫిల్ గ్యాస్ సరఫరా విధానాన్ని సమీక్షించారు. అదేవిధంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు, బుకింగ్స్, ఆయిల్ కంపెనీల నుంచి రావాల్సిన సరఫరాపై పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ రోజువారీ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ సరఫరా వ్యవస్థను సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శిశుగృహ పిల్లలకు సమర్థవంతంగా సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ టౌన్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: శిశు గృహ పిల్లలకు సమర్థవంతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారంమహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న శిశు గృహ,జిల్లా బాలల సంరక్షణ సేవల కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు.ఈ సందర్భంగా శిశుగృహంలోని సదుపాయాలు, బాలల సంరక్షణ, పోషణ, ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులతో మమేకమై వారి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.శిశుగృహంలో పిల్లలకు శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, వారి శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక దత్తత ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు. అలాగే జిల్లా బాలల సంరక్షణ సేవల ద్వారా అవసరమైన సహాయం ప్రతి బాలుడికి అందేలా కృషి చేయాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు, కాగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా సిద్ధిపేట జిల్లా ఇందిరమ్మ కాలానికి చెందిన అర్హులైన దంపతులు జూపల్లి రాజు లక్ష్మీ దంపతులకు మూడు నెలల మగ శిశువును చట్టబద్ధమైన దత్తత కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం విశ్వజ, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, శిశు గృహ ఇంచార్జి మేనేజర్ మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య

కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్





దామెర, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో స్త్రీలు, జనరల్ మెడిసిన్, ఎముకలు కీళ్లు, కంటి, దంత, పిల్లల వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచిత సేవలు అందిస్తుండగా ఓపి విభాగం తదితర సేవలను కలెక్టర్ పరిశీలించారు. 375 మంది కీ వైద్య పరీక్షలు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి నమోదు, ఫార్మసీ, షోరూం లని కలెక్టర్ సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్యులతో వైద్య శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, స్థానిక సర్పంచ్ కల్పన, వైద్యాధికారులు డాక్టర్ మహేంద్ర, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ ఎస్ కే జాస్మిన్ మెహర, డాక్టర్ ప్రమోద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ ల సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

### నిరంతర పర్యవేక్షణ ముఖ్యం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: గ్యాస్ సిలిండర్ల సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరా, నిల్వలపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాస్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ అమలు, ప్రస్తుత గ్యాస్ సరఫరా, నిల్వల పరిస్థితిపై క్షుణ్ణంగా ఆయా శాఖల సంబంధిత అధికారుల ద్వారా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, వినియోగదారులతో పాటు వయోవృద్ధులు, దివ్యాంగులు, ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అలాగే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కమిటీ సభ్యులు గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పరిశీలన చేయాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదే విధంగా జిల్లాలో గ్యాస్ సిలిండర్ లను రవాణా చేస్తున్న వాహనాలకు జీపీఎస్ ట్రాకర్ ను పక్కాగా అమర్చి, ఆ వాహన స్థానం ఎక్కడ ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం, విక్రమ్, డీడబ్ల్యూఓ కోదండరాములు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, సంబంధిత శాఖ అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్, సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





నర్సంపేట, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన-పట్టణ ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట తహసీల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయంలో నిర్వహణలో ఉన్న రికార్డులు, కార్యాలయ పరిసరాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై కలెక్టర్ సమీక్షించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు.అదేవిధంగా 99 రోజుల కార్యక్రమం అమలు



తీరును పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలను వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రజల వినతులను ఆలస్యం చేయకుండా పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను నిర్మించడమే మన లక్ష్యం

### బాల్య వివాహం ఓ అనాగరిక చర్య,
### బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవు
### సీడీపీఓ ఈ పి ప్రేమలత



ఏటూరునాగారం. మార్చి 17. మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో మంగళవారం రోజున ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ఏటూరునాగారం ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల నూతన సర్పంచ్ లకు, సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు ఈ సందర్భంగా పౌష్టికాహార మిషన్ – పోషణ్ 2.0 కార్యక్రమం మరియు బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మరియు సేవలపై అవగాహన కోసం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భం గా ఈ పి ప్రేమలత మాట్లాడుతూ పోషకాహారంతో ఆరోగ్యకరమైన చిన్నారు లు మాత్రమే కాకుండా, ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని అది మన దేశ అభివృద్ధి సూచికగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్య వంతమైన రేపటి సమాజాన్ని తయారుచేసే గురుతర బాధ్యత అంగన్వాడీ టీచర్ల మీద ఉందని, కావున వారంతా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం గ్రామ స్థాయిలో అంగన్వాడీల పనితీరును మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్వాడీ స్థాయి లో ఏ ఎల్ ఎం ఎస్ కమిటీలను ఏర్పాటుచేయడం జరుగుతుందని, గ్రామ సర్పంచ్ ఛైర్పర్సన్ గా ఉన్న ఈ కమిటీ మిగతా సభ్యుల సహకారంతో గ్రామస్థాయిలో అంగన్వాడీ లలో సౌకర్యాల మెరుగు, అంగన్వాడీల పనితీరు, వారు అందించే సేవలను సమీక్షించడం జరుగుతుందని తెలిపారు అన్నారు. గ్రామ స్థాయిలో ఈ కమిటీ ఆధ్వర్యంలో 'అమ్మ మాట అంగన్వాడీ బాట' అనే కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని, అలాగే గ్రామ స్థాయిలో లోప పోషణతో బాధపడు తున్న బాలలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ఆయా పిల్లలు సాధారణ స్థాయికి వచ్చేలా అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎలా



వినియోగించుకోవాలి అనే విషయాలను అవగాహన కల్పించాల్సి ఉంటుందని తద్వారా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క నిర్దేశించినట్లు, మా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పర్యవేక్షణ లో పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు. దీనికి గ్రామ స్థాయిలో సర్పంచ్ లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అలాగే అధికార యంత్రాంగం సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపి తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ తరపున నిర్వహించబోవు వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు.ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్.హరికృష్ణ మాట్లాడుతూ గౌరవ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డా. దనసరి అనసూయ (సీతక్క)మన తెలంగాణా రాష్ట్రం లో బాల్య వివాహాలను నిర్మూలించాలని సకల్పించారని, దీనికోసం బాల్య వివాహం – బతుకు ఆగం అనే పేరు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారని అందులో భాగంగానే బాల్య వివాహాలపై ఈ బాల్య వివాహం – బ్రతుకు ఆగం అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఒక్క బాల్య వివాహాలే కాకుండా పిల్లలకు సంబంధించి ఎన్నో సమస్యలుంటాయని, ఆ సమస్యలన్నింటికి గ్రామ స్థాయిలోనే చట్టపరమైన పరిష్కారం లభించేలా గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీని పని చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీకి ఛైర్పర్సన్ గా గ్రామ సర్పంచ్ వ్యవహరిస్తారని, కన్వీనర్ గా స్థానిక అంగన్వాడీ టీచర్ ఉంటారని, అలాగే గ్రామం లోని వివిధ ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీలు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు జరుగకుండా అడ్డుకుంటాయని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తాయని, బాలల పై ఏ విధమైన వేధింపులు జరుగకుండా గ్రామంలో అవగాహన కల్పిస్తాయని తెలపడం జరిగింది. గ్రామ స్థాయిలో బాల్యవివాహాల నిరోధా లో ముఖ్య పాత్ర వీసీపీసీ లదేనని, కావున సర్పంచ్ లు తమ తమ గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడి మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.ఆ తరువాత సిహెచ్ఎల్ సిబ్బంది మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న చిన్నారుల రక్షణ కి 1098/112 టోల్ ఫ్రీ కి ఎలా కాల్ చేయాలి అనే విషయాన్ని డెమో ద్వారా వివరించారు. అనంతరం సఖి సిబ్బంది సఖి ఆధ్వర్యంలో అందించే 5 రకాల సేవలను గూర్చి వివరించారు. ఆ తదుపరి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ మహిళా సాధికారత పథకాలను గూర్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లకు మరియు అంగన్వాడీ టీచర్లకు వివరించడం జరిగింది. చివరగా ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారా కేంద్రం ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ బాలల హక్కులు,మహిళా హక్కులు అలాగే చైల్ లైన్, సఖి మరియు ఇతర టోల్ ఫ్రీ నెంబర్ల కి సంబంధించిన అవగాహన పోస్టర్లను సీడీపీఓ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏటూరునాగారం ప్రాజెక్ట్ పరిధిలోని 3 మండలాలలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిధ సెక్టార్ల పరిధి లోని సూపర్వైజర్లు, డీసీపీయూ , సి హెచ్ ఎల్ సఖి డిహెచ్ఈడబ్ల్యూ క్షేత్ర స్థాయి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టెండర్ విధానంతో ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్ట కొట్టొద్దు

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం
### హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం
### రోడ్డున పడనున్న వేలాది మంది చేనేత కార్మికులు

హనుమకొండ టౌన్, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి చేయూతనియాల్సింది పోయి వారి పొట్ట కొట్టే విధంగా టెండర్ విధానాన్ని అమలు చేయడానికి సిద్ధమవడం సిగ్గుచేటని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్య క్షులు బచ్చు ఆనందం వ్యాఖ్యానించారు. హనుమకొండ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బచ్చు ఆనందం ప్రభుత్వం పై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక చేనేత రంగం చిన్న పోయిందని, చేనేత రంగ అభివృద్ధికి పాటు పడాల్సిన ప్రభుత్వమే టెండర్ల పేరిట ప్రైవేటు పరం చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల తయారుచేసిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధిని అందించేవారని, కానీ రేవంత్ సర్కారు టెండర్ల పేరిట చేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను కొనుగోలు చేయడాన్ని విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని వీరాధిమంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడే అవకాశం ఉంటుందని, కార్మికుల పక్షాన టెండర్ విధానం రద్దు పరచే వరకు ఉద్య మిస్తామని, కార్మికులతో కలిసి రోడ్డు ఎక్కుతమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. దేశంలో అన్నం పెట్టే రైతన్న ఎలాగో, మానవుని మానప్రాణాలు కాపాడే నేతన్న కూడా అలాగే అని అలాంటి రంగంపై చిన్నచూపు చూడవద్దని, కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకొని అభివృద్ధి పథంలో నడిపించాలని



కోరారు. అలాగే పద్మశాలిలకు, చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు నల్ల సత్యనారాయణ,బొప్ప శివశంకర్,పులికంటి రాజేందర్,గుర్రపు కోటేశ్వర్, దేవులపల్లి సదానందం, బింగి సతీష్, గుర్రపు చంద్రశేఖర్, పాము వెంకటేశ్వర్లు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

### ఇందిరిమ్మ ఇల్లుతో పేదల సొంతింటి కల సాకారం
### సర్పంచ్ పనికర సోమయ్య యాదవ్



స్టేషన్ ఘనపూర్, మార్చి 17,మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కోమటిగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన ఇదునూరి రజితరాజు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ పనికర సోమయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.అందుకు నిదర్శ నమే ఇందిరమ్మ ఇళ్ళ మంజూరి అని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ద్వారా నిరుపేదలకు సొంతింటి కల సాకరమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మె ల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేదల కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లకావత్ సంతోష్ నాయక్, మహేందర్, వార్డు సభ్యురాలు ఇదునూరి అమల, మాసం పల్లి వీరస్వామి, కారోబార్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక డీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలి

**జిఎస్పి జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**

**ఉపాధి కోల్పోతున్న ఆదివాసులు ప్రజలు**

**కొమరం భీం ఆదర్శంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుడతాం**



వెంకటాపురం నూగూరు మార్చి 17 సూర్య మేజర్ న్యూస్: ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక డీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలనీ గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.మంగళవారం ఎదురు గుట్టల సమీపంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల సమావేశంలో చర్ల మండల వర్కింగ్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల,వెంకటాపురం మండలాల పరిధిలోని ఏజెన్సీ. గ్రామాలైనసు బ్బంపేట, యకన్నగూడెం, ఎదిర,సూరవీడు,కొండాపురం, ఆలుబాక, రామచంద్రపురం తదితర ఆదివాసీ గ్రామాలకు,డీ సెల్టింగ్ విధానాన్ని తీసుకు రావడం వల్ల ఆదివాసీ ప్రజలకు తీరని అన్యాయం చెయ్యడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక డీ సెల్టింగ్ విధానం వల్ల,తీరా ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బ దెబ్బతింటాయని అన్నారు.ఇసుక కొత్త పాలసి విధానం వల్ల ఆదివాసులకు ఎలాంటి ఉపాధి ఉండదని,5వ షెడ్యూల్డు ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం విధి విధానాలు ఉండాలని,ఇసుక డీ సెల్టింగ్ కొత్త పాలసీ రద్దు చేసి,ఇసుక పాత విధానాలను కొనగించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసీ ప్రజలను ఏకమం చేసి మరో కొమరం భీం ఆదర్శంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుగ్గ అరుణ్,పూనెం రవి కిరణ్,కోరం బన్నీ,బుగ్గ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరిమ్మ ఇల్లుతో పేదల సొంతింటి కల సాకారం



## సర్పంచ్ పనికర సోమయ్య యాదవ్

స్టేషన్ ఘనపూర్, మార్చి 17,మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కోమటిగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన ఇదునూరి రజితరాజు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ పనికర సోమయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.అందుకు నిదర్శనమే ఇందిరమ్మ ఇళ్ళ మంజూరి అని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ద్వారా నిరుపేదలకు సొంతింటి కల సాకరమైందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేదల కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లకావత్ సంతోష్ నాయక్, మహేందర్, వార్డు సభ్యురాలు ఇదునూరి అమల, మాసం పల్లి వీరస్వామి, కారోబార్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో నిషేధిత గంజాయి పట్టివేత - ముగ్గురు అరెస్ట్

భూపాలపల్లి టౌన్, మార్చి 17, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీసీఎస్ టీం, భూపాలపల్లి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే పక్కా సమాచారం మేరకు జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని మంగళవారం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి 1 కిలో 500 గ్రాముల నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.75,000/-గా ఉంటుందని తెలిపారు. గంజాయితో పాటు మూడు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో అరెస్టయిన వారిలో జిల్లా కేంద్రంలోని స్థానిక ఎండి క్వార్టర్ లకు చెందిన మహమ్మద్ పర్వేజ్ (22), సీఆర్ నగర్, గాంధీనగర్ కు చెందిన దిండి సాయి తిరుమల్ (19), రాంనగర్ కు చెందిన కుర్రి చరణ్ (16) ఉన్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్కు తరలించారు. మూడవ వ్యక్తి మైనర్ అయిన కుర్రి చరణ్ను జువెనైల్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని స్పష్టం చేశారు. నిషేధిత మాదకద్రవ్యాల విక్రయం లేదా రవాణా గురించి ఎవరైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 8712658111 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక నిఘా



కొనసాగుతుందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు. ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు సమాచారమివ్వాలని కోరారు.



## అంగన్వాడి తీగల వాయి 2 సెంటర్లలో అంగన్వాడి పర్యవేక్షణ మరియు సలహాలు సేవలు కమిటీ ఏర్పాటు

ఏటూరునాగారం. మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం తీగల వాయి 2 అంగన్వాడి సెంటర్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగాఅంగన్వాడి పర్యవేక్షణ మరియు సలహాలు సేవలు అనే నినాదంతో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కమిటీకి చైర్మన్ గా స్థానిక సర్పంచ్, వార్డ్ మెంబర్ పిల్లల తల్లులు కిశోర బాలిక, అంగన్వాడి టీచర్,ఆశా వర్కర్, వివో సభ్యురాలు ఈ కమిటీలో సభ్యులుగా పనిచేస్తారు. ఈ కమిటీని ఉద్దేశించి సిడిపిఓ ప్రేమలత మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో అందించే ఆరు సేవలు సలహాలు సంప్రదింపులు విద్య వైద్యం ఆరోగ్యం పోషణ ఈ ఆరు సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ కమిటీ సమావేశంలో తెలియజేశారు.ఈ కమిటి ప్రతి నెల సమావేశం నిర్వహించి కేంద్రంలో జరిగే ప్రతి అంశము చర్చించి నిర్ణయం తీసుకుంటరు ముఖ్యంగా అంగన్వాడి సెంటర్లలో అందించే పౌష్టిక ఆహారం గుడ్లు పాలు భోజనం బాలామృతం వంటి పౌష్టికాహారం వల్ల పిల్లలకు మంచి ఆరోగ్యంతో పాటు తెలివితేటలు శరీర దృఢత్వం గర్భిణులకు శిశువు బరువుతో పెరగడం ఆరోగ్యమైన బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారి పుట్టినరోజు వేడుకలు కమిటీ సభ్యుల మధ్య జరిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీవిద్య వార్డ్ మెంబర్ శాంతకుమారి అంగన్వాడి టీచర్ వసంత, భవాని శకుంతల ఆశా వర్కర్ నాగమణి గర్భిణులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెరిగిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

### సిపిఐ డిమాండ్



స్టేషన్ ఘనపూర్, మార్చి17, మేజర్ న్యూస్ (సూర్య):పెరిగిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ స్వప్నకు మంగళవారం వినతి పత్రం అందజేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధరలు తగ్గించి పేదలపై భారాన్ని తగ్గించాలని కోరారు. గ్యాస్ ఆధారిత పరిశ్రమలు మూతపడకుండా చర్య తీసుకోవాలని ఇరాన్ ఇజ్రయిల్ అమెరికా దేశాల మధ్య యుద్ధం ఆపేవిధంగా భారత ప్రభుత్వం శాంతి సందేశం ఇవ్వాలని అన్నారు. కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని గ్యాస్ ధరలు తగ్గించి నిత్యవసర సరుకుల ధరలు పెరుగకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్, బూర్ల యాదగిరి,జీడీ ఆశీర్వాదం, జీడీ ఎల్లయ్య, పొన్న సాయిలు,ఎండి రహ్మతుల్లాహ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు మండలాల వ్యవసాయ శాఖా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆత్మ చైర్ పర్సన్ (ఆత్మ )కర్ల అరుణ



ఏటూరు నాగారం. మార్చి 17.మేజర్ న్యూస్ సూర్య: రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతులకు చేరే విధంగా కృషి చేయాలని మంగళవారం రోజు జరిగిన .సమావేశంలో ఆత్మ చైర్ పర్సన్ కర్ల అరుణ అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.రానున్న వాతావరణ మార్పుపై ముందస్తు చర్యలు సూచనలను రైతులకు ముందస్తుగా తెలియజేయాలన్నారు.రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాల్లో రైతులకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను పరిష్కరించడం, మరియు వ్యవసాయ రంగ అభివృద్ధి కృషి చేయడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి , ఏవో , ఏ ఈ ఓ , వ్యవసాయశాఖ అధికారులు, ఆత్మ చైర్మన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో అసంతృప్తి



**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు - దొంతి దేవేందర్ రెడ్డి**

**కాంగ్రెస్ మోసాలపై డి.టి కి వినతి పత్రం అందచేసిన బీజేపీ నాయకులు**

గీసుగొండ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాం చందర్ రావు,జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసిస్తూ మంగళవారం గీసుగొండ బీజేపీ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ రావు కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రైతు భరోసా ,పెన్షన్లు,నిరుద్యోగ భృతి, కల్యాణ లక్ష్మి వంటి ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు.పెట్టుబడి సాయం అందక రైతులు అప్పులపాల వుతున్నారని,ఆసరా పెన్షన్ల కోసం అర్హులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు,రాధారాపు శివకుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బిల్లా రమేష్, గోదాసి అశ్విన్ కుమార్,15,16 డివిజన్ అధ్యక్షులు ల్యాదెళ్ల ప్రభాకర్,జంగిలి ప్రసన్న రాం ప్రసాద్, జనరల్ సెక్రెటరీలు కందికొండ ప్రదీప్, సంతకాల శ్రీనివాస్,రంజిత్,వెంకటేష్, అల్లం కేదారి,ఉపాధ్యక్షులు మహిళా మోర్చా అధ్యక్షులు బందెల రేణుక,సొసైటీ డైరెక్టర్లు కపల్లి స్వామి,శక్తి కేంద్ర ఇంచార్జ్ పిల్లల రవీందర్ గౌడ్, భూత్ అధ్యక్షులు నారెళ్ళ రాములు, జల్లా నాగరాజు,అన్వేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దాసరి మునీందర్

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 17 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా ఇంచార్జ్ సబ్ రిజిస్టార్ గా మంగళవారం దాసరి మునీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం రిజిస్టర్ ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన దాసరి మునీందర్ డిప్యూటేషన్ పై రిజిస్ట్రేషన్ స్టాంప్స్ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు ఇటీవల ఆన్ డ్యూటీ మీద సబ్ రిజిస్టర్ దిలీప్ చంద్ర గోపాల్ స్థానంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. దిలీప్ చంద్ర గోపాల్ కరీంనగర్ డిఐజి ఆఫీసుకు బదిలీ కాగా ఆయన స్థానంలో మునీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆఫీసు సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి పూల బోకేను అందించడం జరిగింది. ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ గా మంచి పేరు తెచ్చుకునే విధంగా పని చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని మునిందర్ అన్నారు. వినియోగదారులు



రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని సకాలంలో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది స్రవంతి రాజేష్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలను విజయవంతం చేయాలి

## ఉగాది ఉత్సవ కమిటీ సభ్యులు

భూపాలపల్లి టౌన్, మార్చి 17, మేజర్ సూర్య : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 19న జరిగే వేడుకలను విజయవంతం చేయాలని ఉగాది ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు కొలుగూరి సంజీవరావు, ఎర్రం సతీష్ కుమార్, డాక్టర్ కాశెట్టి శ్రీనివాస్ లు కోరారు. మంగళవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుదనం ఉట్టిపడేలా ప్రతి ఏటా ఉగాది పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగముగానే జిల్లా కేంద్రంలోని స్థానిక మంజూర్ నగర్ ఇల్లందు క్లబ్ హౌసులో 19న జరిగే ఉగాది వేడుకలలో వేద పండితులచే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడంతో పాటుగా కళాకారులకు, కవులకు, రచయితలకు నృత్య కళాకారులను శాలువా, మెమొంటో, ప్రశంస పత్రాలతో సత్కరించడంజీ జరుగుతుందని తెలిపారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి సన్మానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్



చర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు హాజరవుతారని తెలిపారు. కావున జిల్లాలోని కవులు, కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉగాది ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు గుజ్జ సరేశ్వర్ రావు, ములకల లక్ష్మారెడ్డి, మంద జోవర్ధన్, ఆకుతోట ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మందుల సామెల్ ఇంటి పైన బిజెపి ఆర్ఎస్ఎస్ లు కోడిగుడ్లతో దాడి చేయడం నీచమైన చర్య

**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడపాక డానియల్**



జఫర్ ఘడ్, మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ బోడుప్పల్ లోని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటి పై దాడి నీచమైన చర్య అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడపాక డానియల్ విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లకు ఏమీ పని లేక బ్రాహ్మణిజం ఆడిస్తున్న కుట్రలో భాగంగా బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు హిందువులను సామెల్ ఇట్లా అంటాడా అట్లా అంటాడా అని దాడులు చేస్తున్నారు లొల్లి పెడుతున్నారు. మొత్తం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు, బీసీ బహుజనులను తప్పుదారి పట్టిస్తున్నారు మోసం చేస్తున్నారు దోపిడీ చేసుకుంటున్నారు, బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడానికి అనవసరంగా గందరగోళం చేస్తున్నారు చిన్నచిన్న దానిని అక్కడ తప్పు లేకున్నా కూడా దానిని పెద్దగా చేసి లొల్లి చేస్తున్నారు గందరగోళం సృష్టిస్తున్నారు, మందుల సామేలుకు మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరూ అండగా ఉన్నారు అది మర్చిపోయి బ్రాహ్మణిజాన్ని మనువాదాన్ని మతోన్మాదాన్ని బిజెపిని ఆర్ఎస్ఎస్ ను వ్యతిరేకించండి ప్రశ్నించండి విమర్శించండి తుదముట్టించండి.అని పిలుపు నిచ్చారు.

## రైతులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించిన వ్యవసాయ అధికారులు



వాజేడు మార్చి 17 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని రైతు వేదిక లో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ భాగంగా ఈ రోజు అరుణాచలపురం రైతులకు వ్యవసాయ అధికారి వజీద్ ఆధ్వర్యంలో ఒక్క రోజు ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించారు. మరియు నేచురల్ ఫార్మింగ్ కిట్స్ ను రైతులకు అందచేశారు అంతే కాకుండా గౌరవ వ్యవసాయ శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై దిశా నిర్దేశం చేసి తగు చూచనలు సలహాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో మురుమూరు, వాజేడు, పుసురు గ్రామ సర్పంచ్లు గారు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి జాఫర్ మరియు రైతులు పాల్గొన్నారు.



# సమాజ శ్రేయస్సు కొరకు కలసి పనిచేద్దాం

## ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి మార్చి 17మేజర్ న్యూస్): మీ గ్రామం మీ చేతుల్లో సమజ శ్రేయస్సు కొరకు కలిసి పని చేద్దామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు.మంగళవాళవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ,మత్తు పదార్థాల నిర్మూలన మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు మహబూబాబాద్ టౌన్లోని పి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో విస్తృత స్థాయి అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రామ సర్పంచులు, వార్డ్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు మరియు వైస్ చైర్మన్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి, ప్రమాదాల ప్రధాన కారణాలు, నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రాణ నష్టం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.అంతేకాకాకుండా సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించేందుకు, గతంలో సీసీ కెమెరాల సహాయంతో ఛేదించిన కేసుల ఫుటేజీలను ప్రదర్శించారు. గ్రామాల్లో మరియు పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి గ్రామంలో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.డ్రగ్స్ మరియు గంజాయి వాడకం వల్ల యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, మత్తు పదార్థాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. గ్రామ స్థాయిలోనే డ్రగ్స్ నిర్మూలనకు ప్రజాప్రతినిధులు ముందుండాలని, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 మరియు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రత కోసం రూపొందించిన చెక్ లిస్ట్ పోస్టర్ను కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతి నిధులందరి చేత ఆవిష్కరించారు. గ్రామాల్లో అమలు చేయాల్సిన ముఖ్య భద్రతా చర్యలు, యువత మార్గదర్శక అంశాలు ఇందులో





పొందుపరచబడ్డాయని అన్నారు.అలాగే, గ్రామ అభివృద్ధి మరియు శాంతి భద్రతల పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ గ్రామ సర్పంచ్లకు జిల్లా ఎస్పీ డా. శబరీష్ గారు సన్మానం నిర్వహించి ప్రశంసించారు.సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారు. యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచడం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చు. గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం మీరు ముందుండి పనిచేయాలని,పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కట్టుబడి ఉంది. ప్రజల సహకారం ఉంటేనే సమాజంలో శాంతి, భద్రతలు మెరుగుపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల్లో చైతన్యం పెంచి, గ్రామ స్థాయిలో భద్రతా చర్యలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు గంద్రతి మోహన్, తిరుపతి రావు, కృష్ణ కిషోర్, సీఐలు, ఎస్.ఐలు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 4వ తరగతి ప్రవేశానికి సైనిక పాఠశాలలో క్రీడాపోటీలు





ఖానాపూర్ మార్చి 17, సూర్య (మేజర్ న్యూస్ ): హనుమకొండ , హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లలోని స్పోరట్స్ స్కూల్ లలో 4వ తరగతి ప్రవేశాల కోసం క్రీడాపోటీలను మంగళవారం ఎంఈఓ చరణ్ సింగ్ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పాఠశాలల్లో చేరడానికి పేద విద్యార్థులకు ఇది అద్భుతమైన అవకాశమని విద్యార్థులలో క్రీడా ప్రతిభను వెలికితీసే విధంగా ఈ పాఠశాలల నిర్వహణ ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో దేశానికి ఉత్తమ క్రీడాకారులను అందించే దిశగా ఈ పాఠశాలలు నడుస్తాయని పేర్కొన్నారు.



తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆసక్తి , ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు , విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ , పీడీ లు సుభద్ర ,శ్రీనివాస్ , దేవేందర్ గైడ్ ఉపాధ్యాయులు బాలోజీ, చంద్రమౌళి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

- బీజేపీ డిమాండ్
- "రైతు భరోసా ఎక్కడ?
- ఎకరానికి 7500 ఇవ్వాల్సిందే: కొండబోయిన సంపత్ యాదవ్"
- లింగాలఘణపూర్ డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన బీజేపీ నాయకులు



లింగాలఘణపూర్ మార్చ్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు లింగాలఘణపూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంపత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని



విమర్శించారు. ఎన్నికల హామీ ప్రకారం ఎకరానికి 7,500 చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి, గెలిచిన తర్వాత రైతులను విస్మరించడం శోచనీయం. ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయకపోతే, రానున్న రోజుల్లో రైతులు మరియు ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మరాజు సందీప్, జిల్లా నాయకులు కేమిడి నాగరాజ్, ఎదునూరి నాగరాజు, సాయికుమార్, కార్తీక్, యువ మోర్చా సందీప్, బూత్ అధ్యక్షులు కార్తీక్, అనిల్, ఆకుల రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- బడ్జెట్లో రూ. 10వేల కోట్లు కేటాయించాలి
- ఆర్డీవోకు వినతిపత్రం అందజేత
- జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట మార్చి 17,సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్, పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ ల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలను బడ్జెట్లో ప్రవేశపెట్టి తక్షణమే విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ఆర్డీఓ ఉమారాణి కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ కోసం కనీసం రూ. 10వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ



విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన హామీలు అమలు కాలేదని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు కొనసాగించలేని పరిస్థితి నెలకొనడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కేటాయించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా ఫీజు రెయిన్బర్స్మెంట్ మెంట్ పథకాన్ని రద్దు చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొనగాని రవీందర్, మోర్తాల రాంరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంటుక రాజ్కుమార్, కందికొండ సురేష్, తడిగొప్పుల ప్రవీణ్, బోళ్ల రవీందర్, కొప్పుల శేషు, ఆకుల కిషోర్, రమేష్,, శ్రీనివాస్, శేఖర్ బిక్షపతి, రవికుమార్ లతోపాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోరికలు తీర్చే అమ్మ కొండలమ్మ జాతర ప్రారంభం

- తొలి రోజు ప్రభ బండ్లతో సందడి



గార్ల, 17 మార్చి సూర్య (మేజర్ న్యూస్) భక్తి శ్రద్ధలతో ఆ అమ్మని వేడుకుంటే.. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంమైన కొండలమ్మ జాతర తొలి రోజు ప్రభ బండ్లతో అట్టహాసంగా ప్రారంభమైంది. మండల పరిధి పిని రెడ్డి గూడెంలో మంగళవారం కొండలమ్మ జాతర మహోత్సవాలు లంచానంగా ప్రారంభం అయినవి. ఈ నెల 21 వరకు జాతర ఉత్సవాలు జరగనున్నట్లు నిర్వాహకులు ఇక్కడ తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ తదితర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్నట్లు, అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు.

# రోడ్డుప్రమాదానికి గురైన సీనియర్ జర్నలిస్ట్ ఆంజనేయులును పరామర్శించిన టీఎస్‌జేయూ నేతలు

- అధైర్యపడొద్దు తోటి జర్నలిస్టులు అండగా ఉంటారు టీఎస్‌జేయూ భరోసా



లింగాలఘణపూర్ మార్చ్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం వడ్డిచర్లకు గ్రామానికీ చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్ ఆయనను పరామర్శించారు. మంగళవారం ఆంజనేయులు స్వగ్రామమైన వడ్డిచర్లకు చేరుకున్న వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట టీఎస్‌జేయూ జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, కోశాధికారి కొన్నె ఉపేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి కౌశిక్, సహాయ కార్యదర్శి గండి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు ఆఫ్రోజ్ తదితరులు ఉన్నారు.

# ఆశ వర్కర్ల ఆశలు అడియాశలేనా ?

- సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన
- వంటా వార్పులతో వినూత్న నిరసన



గార్ల, 17 మార్చి సూర్య (మేజర్ న్యూస్) ఎంతో కాలంగా ఆశతో ఆశ వర్కర్ల సేవలు పాలకులు పట్టించుకోవడంలేదని, వారి ఆశలు అడియాశలేనా..!? అని సీపీఎం అనుబంధ సీఐటీయు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక నెహ్రూ కూడాలిలో ఆశ వర్కర్లు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చేంతవకు ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. అనంతరం వినూతన పద్ధతిలో వంటా-వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండో రోజు చేపట్టిన ఈ కార్యక్రమంలో పందుల రమాదేవి, ఉమాదేవి, రేణుక, రమణమ్మ పుష్ప, జ్యోతి, శాంతి, నమ్మి, కుమారి, సుజాత, నిరోషా, తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సు





## - చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్

నర్సంపేట మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట పట్టణంలో మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ టిఎం అవినాష్, ఓ ఒఎం టీం రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్ సైట్ మాకు డ్రిల్ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ మరియు ఫైర్ సేఫ్టీ ఇంజనీరింగ్ అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిశ్రమల్లో కర్మాగారం లోపల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం లేదా భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సురక్షితంగా బయటపడాల్లో ఒక అవగాహన అనేది వస్తుందని ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతాయని అని అన్నారు.. అదేవిధంగా పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ , నర్సంపేట రూరల్ ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి, పొన్నాల మనీషా-ప్రకాష్, ములుకల వినోద-సాంబయ్య, కొంపల్లి వీణ-విజేందర్ రెడ్డి, వేల్పుల శ్రీలత, ఇస్లావత్ రామ-గోపి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలి

## - ఏఈఓ మణికంఠ

- ప్రకృతి వ్యవసాయానికి ఎంపికైన రైతులకు వీడియోకాన్ఫరెన్స్‌లో అవగాహన
- ఎంపికైన రైతులకు కిట్లను అందజేసిన ఏఈఓ



నెల్లికుదురు మార్చి 17 మేజర్: న్యూస్(సూర్య) యూరియా వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని ఏఈఓ బెజవాడమణికంఠ అన్నారు. మండలంలోని ఆలేరుగ్రామరైతువేదికలో ప్రకృతి వ్యవసాయానికి ఎంపిక కాబడిన వావిలాల రెవిన్యూ గ్రామానికి చెందిన125 మందిరైతులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మలనాగేశ్వరరావు వీడియోకాన్ఫరెన్స్ తోరైతులకుఅవగాహన కల్పిస్తూ దిశానిర్దేశంచేశారు. అనంతరం వ్యవసాయ విస్తరణఅధికారి బెజవాడ మణికంఠ ఎంపికైన రైతులందరికీప్రకృతివ్యవసాయకిట్లనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై బీజేపీ పోరుబాట...


## - బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్

బచ్చన్నపేట మార్చి 17మేజర్ న్యూస్ (సూర్య) : గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను అమలుచేయడం విఫలమైనందున బీజేపీ ఆధ్వర్యంలో ఈ చేత గాని కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి పోరుబాట పట్టింది అని దీనిలో భాగంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలకు 100 రోజులలో చట్టబద్ధత కల్పించి అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ రెండు సంవత్సరాలు గడిచిన అందులో ఏ ఒక్క హామీని నెరవేర్చుకోవడం చాలా సిగ్గుచేటని అన్నారు వెంటనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని అన్నారు. మోసపూరిత వాగ్దానాలు,అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు వాటిని అమలు చేయడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. వృద్దులకు, వితంతువులకు,వికలాంగులకు కొత్త పెన్సషన్లు వెంటనే మంజూరు చేయాలని,రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని,అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళను వెంటనే పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి సర్పంచ్ బేజాడి సిద్దులు, మన్ సన్ పల్లి సర్పంచ్ గీస సందీప్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గద్దరాజు, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల గణేష్, మండల నాయకులు అభిషేక్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - తహసీల్దార్ మహమ్మద్ అశ్వక్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేత



దేవరుప్పుల మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): నిరుద్యోగ భృతితో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షులు బస్వ భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ మహమ్మద్ అశ్వక్ అహ్మద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండున్నర ఏళ్లుగా నిరుద్యోగ భృతిని విస్మరించారని, వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. అలాగే వృద్ధులు, వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు గుంటి అజయ్, అన్వేష్, అనిల్, వార్డు సభ్యుడు బస్వ మహేందర్, సుధాకర్, దుర్గరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# అంగన్వాడీ స్థాయి నుంచే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

## - గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్



దేవరుప్పుల మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి క్రాంతి కుమార్, అంగన్వాడి టీచర్ ఎం హైమావతి, ఎం లలిత, ఏఎన్ఎం పద్మశ్రీ, ఆశ వర్కర్లు ఎం శోభ, ఎం జ్యోతి, ఆయాలు యాకలక్ష్మి, గీత తో పాటు విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# హామీల అమలులో జాప్యమెందుకు




## - డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

ఆత్మకూరు మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇగ సహించదు తెలంగాణ - సేవ్ తెలంగాణ పోరు బాట కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు లి ఎన్. రామచంద్ర రావులి పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నార్న్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అలాగే వృద్ధాప్య, వితంతు , దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము.పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము అన్నారు.గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ,

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు గట్టు వేణు గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివ ప్రసాద్ ,భయ్యా పైడి , మాజీ మండల అధ్యక్షుడు ఇర్సుడ్ల సదానందం, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత ,మండల కోశాధికారి జక్కుల మహేందర్ ,సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్ ,చౌలపల్లి వార్డ్ మెంబర్ కుక్కముడి కిరణ్, బూత్ అధ్యక్షులు బూర దశరథం, పోగుల యాదగిరి, పిట్టల స్వామి, భయ్యా మాలగం, ఆవుల సాంబయ్య, మామునూరి శ్రీనివాస్, రామకృష్ణ కోడేపాక ప్రవీణ్, ఆరోగ్యం, సమ్మయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి


## - బిజెపి పట్టణ,రూరల్ అధ్యక్షులు సందీప్ - అంబేద్కర్



నర్సంపేట మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నర్సంపేట తాసిల్దార్ కార్యాలయం ఇన్చార్జి సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ కి బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం గూడూరు సందీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య,వితంతు, మరియు దివ్యాంగులకు పెన్షన్లు,కల్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం,వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరే ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కావున ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,పొదిళ్ల రామచందర్, కట్కూరి దామోదర్, నూనె రంజిత్, గోలి యుగేందర్,రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, మాజీ ఎంపీటీసీ రాజు, మల్యాల వంశీకృష్ణ,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, ముత్యాల శ్రీనివాస్,బానోతు రాజేందర్,సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, కొలిపాక అశోక్,పురాని రమేష్,దేవేందర్, తప్పెట్ల సతీష్, బూరుగు సాయి,జరుపుల వీరన్న, బానోత్ సాంబయ్య, జీనుకల ప్రభాకర్, పోతురాజు కార్తీక్ రాజ్,భూక్య మల్లేష్, సిద్దు,తదితరులు పాల్గొన్నారు

# హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## – బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భరత్ కుమార్



దంతాలపల్లి,మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు ప్రజలకు చేసిందేమీ లేదని, సీఎం రేవంత్‌కు మాటలు ఎక్కువ, చేతలు తక్కువ అని బిజెపి మండల అధ్యక్షుడు గుండగానీ భరత్ కుమార్ ఎద్దేవా చేశారు. మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ శ్రీలతకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు రేవంత్‌రెడ్డి అడ్డగోలు హామీలిచ్చాడని, తీరా గద్దెకెక్కాక అన్నివర్గాలను మోసం చేశాడని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పోలంపల్లి రమణ శర్మ,పూర్ణ చందర్,మురళీ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు పరిధి మించి వైద్యం చేయొద్దు




కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ కేసముద్రం మండల కమిటీ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సంఘ సమావేశం మంగళవారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కమిటీ అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి హాజరై మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన ప్రథమ చికిత్స సేవలు అందించాలని కోరారు.ఎలాంటి అనైతిక కార్యక్రమాలను ప్రోత్స హించవద్దని,పరిధి మించి వైద్యం చేయరాదని కోరారు. మండల కమిటీ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్రామీణ వైద్యులు సేవా భావంతో పనిచేయాలని సూచించారు.ఈసందర్భంగా మెడిసిన్ కోర్స్ చదివించిన గ్రామీణ వైద్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు నజీర్ అహ్మద్,రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు,టి వెంకటేశ్వర్లు ,జిల్లా కార్యదర్శి ఉప్పల ఏకాంతం,మండల కమిటీ ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి యాకయ్య, సీనియర్ గ్రామీణ వైద్యులు వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి ఆయా గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# పంతులుపల్లి పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం



నల్లబెల్లి, మార్చి 17, మేజర్ న్యూస్ సూర్య,నల్లబెల్లి మండలం, నాగరాజుపల్లి గ్రామపరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, సహోపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు మార్గదర్శకత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు రాధారపు శివాని హెడ్మాస్టర్ గా, ఎర్ర లాస్య సర్పంచ్ గా, ఏఏపిసి చైర్మన్ గా బైరి ప్రసన్న, ఉపాధ్యాయులుగా నేతునూరి వర్షిత మరియు రాధారపు రుత్విక్ తేజ వ్యవహరించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత మరియు ఏఏపిసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి పాఠశాలను సందర్శించి, స్వయం పరిపాలనా దినోత్సవంలో చురుకుగా పాల్గొన్న చిన్నారులను అభినందించారు.

# పంచాయతీ భవనం లేక ఇబ్బందులు

- అర్వయ్యపల్లి గ్రామస్తుల ఆవేదన
- పంచాయతీ పనులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు




నల్లబెల్లి మార్చి 17 సూర్య మేజర్ న్యూస్. అర్వయ్యపల్లి గ్రామానికి తక్షణమే గ్రామపంచాయతీ కార్యాలయ భవనం మంజూరు చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో ప్రత్యేక పంచాయతీ కార్యాలయం లేకపోవడంతో పంచాయతీ కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల సమావేశాలకు సరైన స్థలం లేక ఇబ్బంది

గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలు, పన్నుల వసూలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి పనులను నిర్వహించడానికి సరైన కార్యాలయ భవనం లేకపోవడం వల్ల పంచాయతీ పాలన దెబ్బతింటోందని వారు తెలిపారు. అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు సమావేశాలు నిర్వహించడానికి కూడా సరైన స్థలం లేకపోవడం వల్ల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

అభివృద్ధి దిశగా గ్రామం... కానీ భవనం మాత్రం లేదు

ఇటీవలి కాలంలో అర్వయ్యపల్లి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ పంచాయతీకి స్వంత భవనం లేకపోవడం గ్రామ ప్రజలను నిరాశకు గురి చేస్తోందని తెలిపారు. గ్రామానికి అవసరమైన పరిపాలనా సౌకర్యాలు కల్పించాలంటే గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం అత్యవసరమని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

వెంటనే భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి

కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి అర్వయ్యపల్లి గ్రామానికి గ్రామపంచాయతీ భవనం మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి దృష్ట్యా ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏవో వినయ్ కుమార్



నర్సింహుల పేట మార్చి 17 సూర్యా మేజర్ న్యూస్. మండలంలోని రైతు వేదిక, గ్రామపంచాయతీ ఆఫీస్ జయపురం నందు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం పెంచుకోవడం, జీవామృతం, ఘనామృతం, గోమూత్రం, వేప కషాయం తయారీ విధానాలు రైతులకు వివరించారు. రసాయన కీటకనాశక వాడకం, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు, దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువుల కంపెనీ తయారు చేసిన నానో యూరియా వాడకం వల్ల మొక్కలకు పడే మేలు గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం సాగు విధానాలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. తదుపరి, పకృతి వ్యవసాయానికి సంబంధించిన కిట్లు ని రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేలకుర్తి రేణుక అశోక్ రెడ్డి, లింగా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కె. కళ్యాణి , రైతులు శ్రీను, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం

- ఇంచార్జ్ ఎంపీడీవో సునీల్ రాజ్
- గ్రామ సర్పంచ్ రమేష్






ఖానాపూర్ మార్చి 17, సూర్య (మేజర్ న్యూస్) ఖానాపూర్ మండల కేంద్రంలోని 6 అంగన్వాడి సెంటర్లో ఉమ్మడిగా నిర్వహించిన అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ ఎంపీడీవో సునీల్ కుమార్, సిడిపిఓ, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఖానాపూర్ మండల కేంద్రంలో అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు ప్రీ- ప్రైమరీ స్కూల్ గా మారాయని అన్నారు. చిన్నపిల్లలకు, చంటి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఈ సెంటర్ల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సైతం ప్రోటీన్లతో కూడిన ఆహారం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల లోపు పిల్లలను తప్పనిసరిగా ప్రీ ప్రైమరీ అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపెల్లి విజయ్ అంగన్వాడీ టీచర్లు,బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు?

- ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల అరవింద్ గౌడ్
- గ్రామాభివృద్ధికి అడ్డంకిగా విభేదాలు!



భీమదేవరపల్లి, మార్చి 17(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు చిన్నచూపు చూస్తున్నారని మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాళ్ల అరవింద్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయి సమావేశాల్లో ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు తగిన గౌరవం కల్పించడం లేదని, ప్రజల సమస్యలపై చర్చించే ముఖ్య సమావేశాలకు వారిని పక్కన పెడుతున్నారని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని అన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరిస్తూ వ్యవహరిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశాలకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని తెలిపారు. ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజల నుంచి ఎన్నుకోబడిన ప్రతినిధులని, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యవహారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రోటోకాల్ ఉల్లంఘనలు కొనసాగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులందరూ పరస్పర గౌరవంతో, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# విద్యార్థులు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలి







కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల కోసం పారిశ్రామిక అవగాహన కార్యక్రమం పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా, ఎంఎస్ఎంఈ డెవలప్ మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్ హైదరాబాద్ సహకారంతో మంగళవారం నిర్వహిం చారు.యువతలో పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించడం,స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై సమాచారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమం లో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ, హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ పారిశ్రామిక అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి ప్రయోజనాలపై వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఈ.మల్లికార్జున కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈడీపీ ట్రైనర్ బి. వీరన్న పారిశ్రామిక శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఐస్రిసాట్ డీఎల్‌సీ బి.లాలు,ఈడీసీ మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ నిఖిల్ పాల్గొని విద్యార్థు లకు స్టార్టప్ అవకాశాలు, నైపుణ్యాభి వృద్ధి కార్యక్రమాలపై అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని పారిశ్రామిక రంగంపై ఆసక్తి వ్యక్తం చేశారు.

# ప్రతి కొనుగోలుకు రసీదు తప్పనిసరి

## - న్యాయవాది మల్లారెడ్డి




మహబూబాబాద్, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): మార్కెట్లో కొనుగోలు చేసే ప్రతి వస్తువు లేదా సేవకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ న్యాయవాది వై. చిన్న మల్లారెడ్డి సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రసీదు ఉంటేనే వినియోగదారుల ఫోరంను సంప్రదించి న్యాయం పొందవచ్చన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండకముందు పెళ్లి చేస్తే శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. సమస్యలపై 1098, 15100 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వేంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సునీత, వీణా, అనూష మరియు పారా లీగల్ వాలంటీర్ మేకల శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం రైతు వేదిక యందు ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ప్రోగ్రాంలో భాగంగా, వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా డ్రోన్ల వినియోగంపై శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై కల్వల క్లస్టర్ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ సోల్లెటి జయపాల్ రెడ్డి హాజరై రైతులకు సేంద్రియ వ్యవసాయం,పచ్చిరొట్ట ఎరువులు,జీలుగ, జనుము వాడకం, జీవామృతం తయారీ , భూసార పరీక్షలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న కేసముద్రం మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల భూములు చౌడుభారీ పంట దిగుబడులు బాగా తగ్గిపోయి రైతులకు నష్టం వచ్చే అవకాశం ఉందని, భూ కాలుష్యం, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి, మానవుల ఆరోగ్యం పై దుష్ప్రభావం పడుతుందని, కావున రైతు సోదరులు, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న, రైతులకు కిట్లు, క్యాలెండర్ సరఫరా చేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, లావణ్య, రవి వర్మ, కృషి సఖీలు అశ్విని, అరుణ, రైతులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్‌కు వెళ్తున్న పంచాయతీ సిబ్బంది

## - ముందస్తు అరెస్ట్



కొత్తగూడ మార్చి 17 (మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బందిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనలో పాల్గొనేందుకు సిద్ధమైన పలువురు నాయకులను, సిబ్బందిని తెల్లవారుజామునే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే హైదరాబాద్ వెళ్తున్నామని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో పంచాయతీ సిబ్బందిబాల శంకర్,గూడెల్లి రవి, ఏరా రామచంద్ర,బొక్క ప్రశాంత్, మిడత పెళ్లి రజిత, వెంకటేష్‌లు ఉన్నారు.

# ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి అంత్యక్రియల్లో కౌన్సిలర్ సుజాత హరీష్ నాయక్



కేసముద్రం, మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలం మచ్చర్ల శివారు తౌర్య తండాలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చునాయక్ మృతి చెందారు. కేసముద్రం మున్సిపాలిటీ 1వ,వార్డు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ లచ్చు నాయక్ పార్టీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో లచ్చునాయక్ పార్థివాదేహా పాడేను చివరి మజిలీ వరకు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ మోశారు.

# రవీంద్ర భారతి లో జరిగే సభకు తరలిన కార్మిక సంఘాల నాయకులు



కేసముద్రం,మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే అమర జీవి ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా చట్టసభలలో ఓంకార్ పాత్ర అనే విషయంపై జరిగే సభకు మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలం నుండి ఎం సిపిఐ(యు),ఏఐసీటియు కార్మిక సంఘాల నుండి సభకు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎంసిపిఐ (యు )జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న , బొల్లోజు రామ్మోహన చారి, ఏఐసిటియు నాయకులు సామ వెంకన్న ,దుగ్గిరాల వెంకన్న, బోడ వీరన్న నాయక్ తదితరులు ఉన్నారు.

# అతివేగంతో వ్యక్తిని ఢీకొట్టిన బైక్

## - త్రుటిలో తప్పిన పెనుప్రమాదం





నెల్లికుదురు మార్చి17 మేజర్ న్యూస్(సూర్య) అతివేగంతో ప్రయాణించడం ప్రాణానికే చేటుఅని, యువత ప్రాణాల మీదకి తెచ్చుకుంటుంది. మండలకేంద్రంలోమహాదేవ్ డిమార్ట్ పరిసరప్రాంతంలో రామన్న గూడెం కు చెందిన మెరుగు లక్ష్మణ్ నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో అతివేగంగాబైక్ పై వస్తున్న వ్యక్తి ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే తుమ్మసిల్లిపోగా తృటిలో పెను ప్రమాదం తప్పి తీవ్రగాయాలు కావడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నఏఎస్ఐగుంటుకయాకయ్య ఘటనస్థలాన్ని పరిశీలించి బాధితుడిని వెంటనే అంబులెన్స్‌తో ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా వాహనదారులు వేగాన్ని తగ్గించి ప్రయాణాలు సుఖంగా జరిగేలా చూడాలని, బైక్పై వెళ్తున్న ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని, అతి వేగాన్ని నివారించి ప్రమాదాలు కాకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతను అన్నారు. వారి వెంట కానిస్టేబుల్ పూరి యాకన్న వున్నారు

# ఆత్మకూరు నీరుకుళ్ళలో రేణుక ఎల్లమ్మకు బోనాలు

## - వరాలు ఇచ్చే దేవతకు బోనాల జాతరతో నీరాజనాలు





ఆత్మకూరు మార్చి 17, మేజర్ న్యూస్ (సూర్య): భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన రేణుక ఎల్లమ్మ దేవతకు మహిళలు బోనాల మొక్కులు చెల్లించుకుని మనసారా వేడుకుంటున్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ, ఆత్మకూరు గ్రామాలలో కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ ఉత్సవాలలో రెండవ రోజు ప్రతి ఇంటి నుంచి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి బోనాలు తయారు చేసుకుని పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, కుడుక, పోక ఖర్జూర పండ్లు, బెల్లం శాక పట్టుకొని కుటుంబాల సమేతంగా డప్పు చప్పుల్ల, మేళ తాళాలు, డిజె పాటలతొ శివసత్తుల పూనకాలతో వెళుతున్న మహిళలకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నీళ్ల ఆరగించి మనసారా వేడుకుంటున్నారు. గ్రామం నుంచి దేవాలయం వరకు దారి పొడువునా కొబ్బరికాయలు కొడుతూ బోనాలకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారు. రాత్రి వరకు దేవాలయం చేరుకొని విశేష పూజలను పంబాల పూజారులు ఎల్లమ్మ స్తోత్రాలు నిర్వహించి రేణుక ఎల్లమ్మ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులను చల్లంగా చూస్తే చల్లని తల్లి రేణుక ఎల్లమ్మ అనుగ్రహం కలగాలని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష పూజలను నిర్వహించారు .సాయంత్రం నుండి తెల్లవారు జాము వరకు నిర్వహించే పూజలో పాల్గొని భక్తులు తన్మయం చెందుతున్నారు. అమ్మ ఆశీస్సులు ఉంటే విజయం మాదేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం .ఈ ఉత్సవాలకు నీరుకుళ్ళ ఆత్మకూరు గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా మండలం జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సహకారంతో అభివృద్ధి పనులు
- అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- లచ్యా తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్

మరిపెడ,మార్చి 17,మేజర్ న్యూస్(సూర్య):గ్రామ పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ అన్నారు. మంగళవారం ఆమె మరిపెడ మండలం లచ్యా తండా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.ఐదు లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతో లచ్యా తండా పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.జీపీ పరిధిలో డ్రైనేజ్,వీధి దీపాలు, పరిశుభ్రత,రోడ్లకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తునట్లు చెప్పారు. కలిసికట్టుగా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహాయ సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆమె ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం తండాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందన్నారు.ఎమ్మెల్యే, ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధిపథంలో నిలుపనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ సరోజ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు బాలు,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ నరేందర్, కార్యదర్శి హారిక,దేవదాస్, బాలు,భగవాన్,కిషన్, తండావాసులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

- ఇంచార్జ్ ఎంపీడీవో సునీల్ రాజ్
- గ్రామ సర్పంచ్ రమేష్



నర్సంపేట మార్చి 17, సూర్య (మేజర్ న్యూస్) ఖానాపూర్ మండల కేంద్రంలోని 6 అంగన్వాడి సెంటర్లో ఉమ్మడిగా నిర్వహించిన అన్న ప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ ఎంపీడీవో సునీల్ కుమార్, సిడిపిఓ, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఖానాపూర్ మండల కేంద్రంలో అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు ప్రీ- ప్రైమరీ స్కూల్ గా మారాయని అన్నారు. చిన్నపిల్లలకు, చంటి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఈ సెంటర్ల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సైతం ప్రోటీన్లతో కూడిన ఆహారం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల లోపు పిల్లలను తప్పనిసరిగా ప్రీ ప్రైమరీ అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపెల్లి విజయ్ అంగన్వాడీ టీచర్లు,బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో అదుపు తప్పిన డీసీఎం లారీ

- డ్రైవర్ దుర్మరణం





లింగాలఘణపూర్ మార్చ్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : మండల పరిధిలోని చీటూరు శివారు అప్పిరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ జహీరుద్దీన్ (55), తండ్రి జైన్లావుద్దీన్, వృత్తిరీత్యా డ్రైవర్గా పనిచేస్తున్నారు.సాయంత్రం 5:30 గంటల సమయంలో ఆయన డీసీఎం లారీని నడుపుకుంటూ వెళ్తుండగా, అప్పిరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న మలుపు వద్దకు రాగానే వాహనం అదుపు తప్పింది. లారీ అతివేగంగా, అజాగ్రత్తగా ఉండటంతో ఒక్కసారిగా రోడ్డు పక్కకు బోల్తా పడింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ జహీరుద్దీన్కు తీవ్రమైన గాయాలు కావడంతో ఆయన ఘటన స్థలంలోనే మరణించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది అనీ లింగాలఘణపూర్ లోఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ తెలిపారు.అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.

# ఆర్యవైశ్య పితృ యజ్ఞ కార్యక్రమ సదనం ట్రస్ట్ పేరు రిజిస్ట్రేషన్ పూర్తి



జనగామ టౌన్ సూర్య మార్చి 17 మేజర్ న్యూస్: జనగామ పట్టణంలో ఇల్లు లేని ఆర్యవైశ్యుల కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే వారి పార్థీవ దేహాన్ని ఎక్కడ వేయాలి తెలియక చాలా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో దీనిపై ఆర్యవైశ్యులు అందరూ కలిసి పలుమార్లు కూర్చొని చర్చించి దాతల సహకారంతో దీనికి సంబంధించి 200 గజాల స్థలం తీసుకొని ఒక ఇల్లు కట్టించి వారికి సహాయ పడాలి అనే ఉద్దేశంతో ఆర్యవైశ్య ప్రముఖుల సహకారంతో ముందుకు వెళ్లి జనగామ పట్టణంలో గల రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఆర్యవైశ్య పితృ యజ్ఞ కార్యక్రమ సదనం జనగామ పట్టణం ట్రస్టు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. దీనికి మన ఆర్యవైశ్య కమిటీ సభ్యులు అధ్యక్షులు ఈగం శ్రీనివాసు, ఉపాధ్యక్షులు బచ్చు బాలనారాయణ, మిరియాల రమేష్, కోశాధికారి పెద్ది హరిబాబు, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శులు అనంతుల ఆంజనేయులు, గట్టు శ్రీనివాస్, అయిత శ్రీధర్, గొడిశాల శివరామకృష్ణ, సామిశెట్టి రవీందర్, సోమా హనుమంతరావు, ఎర్రం నాగరాజు, ఓరుగంటి విమల్ కుమారు మరియు రిజిస్ట్రేషన్ ఆఫీస్ డాక్యు మెంట్ రైటర్ గట్టు దామోదర్ వారి పూర్తి సహకారంతో సకాలంలో ట్రస్ట్ పేరు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. సకాలంలో ఆఫీస్ కు విచ్చేసి ఇట్టి బృహత్తరమైన కార్యక్రమాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్న సందర్భంగా కమిటీ సభ్యులు ఆర్యవైశ్యులు అందరూ చాలా సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వ్యాపారాల పేరుతో రైతులను మోసం చేయొద్దు

- ప్రభుత్వ నిబంధనల మేరకునిత్యవసర వస్తువులు అమ్మాలి
- మహబూబాబాద్ జిల్లా ఇంన్చార్జి అధికారి కే. విశ్వేశ్వర్





నెల్లికుదురుమార్చి17మేజర్ న్యూస్(సూర్య)వర్తక, వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులు తూనికలు కొలతలల్లో రైతులపట్లమోసాలకుపాల్పడితే చట్ట పరమైన కేసులతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తూనికలుకొలతలు జిల్లాఇన్చార్జి అధికారి కే విశ్వేశ్వర్ హెచ్చరించారు. మంగళవారంజిల్లాలోని తనిఖీలో భాగంగామండల కేంద్రంలోని కిరాణా షాప్ తో పాటుమండలంలోనివస్రాంతండాగ్రామశివారులో ప్రైవేటువ్యాపారి మొక్కజొన్నలకొనుగోలు ను తనిఖీ చేశారు.అనంతరంఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంటాల నిర్వహణలో వ్యాపారి రైతులకు చెప్పిన ప్రకారం కాకుండా రెండు కేజీలు అదనంగాతీసుకుంటూమోసాలకుపాల్పడుతుండగా పట్టుకొని కాంటాను సీజ్ చేసి వ్యాపారిపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కిరాణా షాపులో బియ్యం, ఇతర వస్తువులపై తనిఖీలు నిర్వహించగావాటి పై ఎలాంటి చిరునామా లేకపోవడం, నికర బరువు, తయారు తేదీ, ఎంఆర్పి ధర, కస్టమర్ కేర్ నెంబర్ లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేశామని, ఇరువురు ప్రభుత్వ నిబంధనల మేరకు తగిన జరిమానా చెల్లించాలన్నారు.వ్యాపారులు అన్ని వస్తువులపై నికరధర,బరువు, సంబంధిత బ్రాండ్ పేరు చిరునామా, ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.తనిఖీలోశాఖ ఉద్యోగులు ఉన్నారు.

# జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో జనగామ గురుకుల విద్యార్థులకు పథకాలు

- విద్యార్థులను అభినందించిన జోనల్ ఆఫీసర్ విద్యారాణి

- ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు



జనగామ మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ గురుకుల విద్యాలయం (బాలుర) విద్యార్థులు జాతీయస్థాయి చిత్రలేఖన పోటిల్లో అత్యంత ప్రతిభని చూపి 5 గోల్డ్ మెడల్స్ 2 సిల్వర్ మెడల్స్ సాదించారాని ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు ఆర్ట్స్ టీచర్ కె. వేణుమాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ లోని డ్రీమ్స్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ వరల్డ్ అకాడమీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో 13వ జాతీయ స్థాయి యూత్, చిల్డ్రన్స్ చిత్రలేఖన పోటీలు, ప్రదర్శన ఫిబ్రవరి 28న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన పోటీలలో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జోనల్ ఆఫీసర్ సంధ్యారాణి జనగామ గురుకుల (బాలుర) విద్యాలయం విద్యార్థుల ప్రతిభను ప్రత్యేకంగా అభి నందిస్తూ గోల్డ్ సిల్వర్ మెడల్స్ సర్టిఫికెట్స్ వారి చేతుల మీదుగా ప్రధానం మాట్లాడారు. పెయింటింగ్ పోటీలలో తమ అద్భుతమైన సృజనాత్మకత, ప్రతిభతో ఆకట్టుకున్న విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మీ కళాత్మక ప్రయాణం మరింత ఉన్నత స్థాయికి చేరాలని, భవిష్యత్తులో గొప్ప చిత్ర కారులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు స్టాప్ కోశాధికారి అర్పిత పథకాలు సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన బాధితులకు అండగా నిలిచిన ఝాన్సీరెడ్డి



దేవరుప్పుల మార్చి 17 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలం,అప్పిరెడ్డిపల్లి క్రాస్ వద్ద అదుపుతప్పిన లారీ లోయలోకి దూసుకెళ్లిన ఘటనలో పలువురు గాయపడిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నుండి పాలకుర్తికి వెళ్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆమె వెంటనే అంబులెన్స్‌ను పిలిపించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉంటామని,అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడగాని నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి మోసం చేసిన నిందితులను అరెస్టు చేసిన జనగామ పోలీసులు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్):- ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు మరియు పెట్రోల్ బంకులు ఇప్పిస్తామని చెప్పి అమాయక ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి మోసం చేసిన నలుగురు నిందితులను జనగామ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పండారి చేతన్ నితిన్ మీడియా తో మాట్లాడుతూ జనగామ జిల్లా, ఆదిలాబాద్, కరీంనగర్, హన్మకొండ కు చెందిన నలుగురు నిందితులు అమాయక ప్రజల దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి మోసం చేస్తూ నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీ.ఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్.ఐ భరత్ కానిస్టేబుల్స్ లను జనగామ వెస్ట్ జోన్ డి.సి.పి రాజమహేంద్ర నాయక్ అభినందించారన్నారు.

# ఎస్టి బాలికల హాస్టల్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి మార్చి 17 మేజర్ న్యూస్: జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను జనగామ అడిషనల్ కలెక్టర్ పి. బెన్ షాలోం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. హాస్టల్లో వార్డెన్ ని వారి రికార్డును పిల్లలకు పెట్టే మెనూ స్టాక్ ను కిచెన్ ను తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి పేద విద్యార్థులకు అందాల్సిన ప్రతి ఒక్కటి అందాల్సిందే అని వంట చేసే వారికి అదనపు కలెక్టర్ చూపించడం జరిగింది. పేద విద్యార్థుల అందాల్సిన విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన వారిపై చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఆర్ ఐ వెంకటేశ్వర్లు, శామీర్ పేట గ్రామ సర్పంచ్ గనిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు